# పొలంలో రైతు దారుణ హత్య

- అర్ధరాత్రి కొట్టి చంపిన దుండగులు



హత్యకు గురైన రాజు (ఫైల్)

వెల్దండ, నవంబర్ 8 : వ్యవసాయ పొలం వద్ద రైతు దారుణ హత్యకు గురైన సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లాలో చోటు చేసుకున్నది. స్థానికుల కథనం మేరకు..

వెల్దండ మండలం ఎంజీ కాలనీ తండాకు చెందిన రైతు రాత్లావత్ రాజు (28) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. నాలుగెకరాల్లో వేరుశన సాగు చేశాడు. పంటను అడవి పందుల బారి నుంచి కాపాడుకునేందుకు కాపలా ఉండేందుకు గురువారం రాత్రి భార్య హిమబిందుతో కలిసి రాజు పొలం వద్దకు వెళ్లాడు. తెల్లవారుజామున మోటర్‌ను ఆఫ్ చేసేందుకు వెళ్లి తిరిగి రాకపోవడంతో భార్య భయంతో కుటుంబ సభ్యులకు ఫోన్ చేసింది. వారంతా వచ్చి సమీపంలో వెతకగా రాజు రక్తపు మడుగులో విగత జీవిగా పడి కనిపించాడు. విషయం తెలుసుకొన్న సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎస్సై కురుమూర్తి ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని డాగ్ స్క్వాడ్, క్లూస్‌టీం సహాయంతో విచారణ చేపట్టారు. రైతుకు భార్యతోపాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# ఆర్యవైశ్యుల సేవలు హర్షణీయం

శ్రీశైలం, నవంబర్ 8 : శ్రీశైలానికి వచ్చే మల్లన్న భక్తులకు అన్నప్రసాద వితరణ సేవ చేయడం మా అదృష్టంగా భావిస్తున్నామని టీజీ లక్ష్మీవెంకటేశ్ భవన్ అధ్యక్షుడు శ్యాంసుందర్ అన్నారు. యాత్రికులతోపాటు అల్పాహార భోజన వసతులు కల్పించడంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాకు చెందిన పలువురు వ్యాపారవేత్తలు శ్రీశైలంలో అన్నదాన కార్యక్రమాలు ఆదర్శనీయంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో శివకుమార్, మోహన్‌కృష్ణ, శివ, హరి, చంద్రకాంత్, సుబ్బారావు ఉన్నారు.



శ్రీశైలంలో మల్లికార్జున నిత్యాన్నదాన సత్రం

# కానిస్టేబుల్‌పై ఆటోడ్రైవర్ దురుసు ప్రవర్తన

తిమ్మాజిపేట, నవంబర్ 8 : మందు తాగి ఆటో నడపొద్దన్నందుకు కానిస్టేబుల్‌పై దురుసుగా ప్రవర్తించిన సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లాలో చోటు చేసుకున్నది. ఎస్సై నరేందర్‌రెడ్డి కథనం మేరకు.. తిమ్మాజిపేట పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న బ్ల్యూకోల్ట్ కానిస్టేబుల్ శరత్‌గౌడ్‌కు గురువారం రాత్రి గుమ్మకొండ సమీపంలో ఆటో ప్రమాదం జరిగిందన్న సమాచారం అందింది. ఈ మేరకు అక్కడకు మరో కానిస్టేబుల్‌తో కలిసి వెళ్లాడు. అక్కడ ఆటో బోల్తా పడి ఉండగా.. బావాజీపల్లికి చెందిన ఆటో డ్రైవర్ నాగయ్య మద్యం మత్తులో ఉండడాన్ని గమనించాడు. మద్యం తాగి డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమని చెప్పగా.. నీవెవరూ నాకు చెప్పడానికి అంటూ ఆటో డ్రైవర్ అసభ్యంగా మాట్లాడాడు. దీంతో మత్తులో ఉన్న నాగయ్య కానిస్టేబుల్‌ను నెట్టేయడంతో కిందపడిన ఆయనకు గాయాలయ్యాయి. కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## శిఖర ప్రతిష్ఠాపన

చారకొండ, నవంబర్ 8: మండలంలోని తిమ్మాయిపల్లిలో నూతనంగా నిర్మించిన హనుమాన్ ఆలయానికి గ్రామానికి చెందిన లాయెల, శ్రీఇందు విద్యాసంస్థల అధినేత రంగినేని వెంకట్‌రావు ఆలయ నిర్మాణానికి రూ.30లక్షలు విరాళం అందజేసినట్లు ఆలయ నిర్వాహకులు సుందర్‌రావు, భాస్కర్‌రావులు పేర్కొన్నారు.




విజయవంతమైన 7వ వారం
సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.30,3.00,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 4.00PM
రాధిక 70 ఎంఎం ఎ/సి - వరంగల్
SVC తిరుమల 70 ఎంఎం ఎ/సి - ఖమ్మం
లలితామహల్ 70 ఎంఎం ఎ/సి - నిజామాబాద్
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - మహబూబ్‌నగర్

BLOCKBUSTER నేడే చూడండి


శ్రీసాయిరాజ 70 ఎంఎం ఎ/సి - ముషీరాబాద్ 11.30,2.30
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

BLOCKBUSTER నేడే చూడండి


సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
GLOBAL CINEMAS RELEASE

SUPER HIT... నేడే చూడండి


లక్ష్మీకళ సినీప్లెక్స్ ఎ/సి - మూసాపేట 11.30AM,6.30PM
మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట 6.15PM

BIGGEST BLOCKBUSTER 2వ వారం


సంధ్య 35 ఎంఎం ఎ/సి - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
GLOBAL CINEMAS LLP

విజయవంతమైన 2వ వారం


సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
GEETHA FILM DISTRIBUTORS

SUPER HIT.. నేడే చూడండి


PVR గలేరియా - పంజాగుట్ట 10.30AM,1.20PM
INOX జి.ఎస్.ఎమ్ ఎ/సి - మదీనాగూడ 10.40PM
INOX సత్యనెక్లెస్ మాల్స్ ఎ/సి - కవాడిగూడ 10.50PM
ASIAN సినీ స్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 10.45AM
ONE MEDIA thro GANESH BHARI - 9296509333

ఈ నెల 14న బ్రహ్మాండమైన విడుదల


మరియు మీ అభిమాన థియేటర్లలో GLOBAL CINEMAS RELEASE